# కరెంట్ అఫైర్స్ రౌండప్

## 2019 (జనవరి - జూన్)

**తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నియామక పరీక్షలతోపాటు ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా 2019 జనవరి నుంచి జూన్ వరకు ఆర్నెల్ల కరెంట్ అఫైర్స్ అందిస్తున్నాం.**



నిన్నటి 'విద్య'తరువాయి...

- యువతకు వృత్తి విద్యలో నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి భారత్‌తో కలిసి పనిచేయనున్న దేశం? *- జర్మనీ*
- 1961లో దౌత్య సంబంధాల ఏర్పాటు తర్వాత పరాగ్వేను సందర్శించిన మొదటి ఉన్నత స్థాయి బృందానికి నాయకత్వం వహించింది ఎవరు? *- ఎం. వెంకయ్యనాయుడు*
- భారత్ – ఒమన్ మధ్య ఒమన్‌లోని జబల్ అలే అఖ్దర్ పర్వతాల్లో జరిగిన సంయుక్త వ్యాయామం పేరు? *- అల్ నగాహ్– III*
- ధరలను పోల్చే సైట్ – కేబుల్ డాట్ సీవో డాట్ యూకే(cable.co.uk) ప్రకారం ప్రపంచంలో అత్యంత చవకగా మొబైల్ డేటాను అందించే దేశం? *- భారత్*
- ఆరోగ్య రక్షణ నాణ్యతాభివృద్ధి కోసం ప్రపంచ బ్యాంక్ ఏ రాష్ట్ర ప్రభుత్వానికి 2200 కోట్ల రూపాయల రుణాన్ని ఇవ్వాలని నిర్ణయించింది? *- ఆంధ్రప్రదేశ్*
- ఏ రాష్ట్రంలో కిరు జలవిద్యుత్ ప్రాజెక్టు (624 మెగావాట్ల)ను నిర్మించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది? *- జమ్మూకశ్మీర్*
- ఘన ప్లాస్టిక్ వ్యర్థాలు/మిగులు దిగుమతిని పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించిన దేశం? *- భారత్*
- ఏ ఏటీఎంలను నేరుగా సెంట్రల్ బ్యాంక్ నుంచి నగదు పొందేందుకు ఆర్బీఐ వ్యాపార మార్గదర్శకాలను సడలించింది? *- వైట్ లేబుల్ ఏటీఎం*
- మాన్‌స్టర్ శాలరీ ఇండెక్స్(ఎమ్ఎస్ఐ) సర్వే ప్రకారం ఏ దేశంలో అత్యధికంగా జెండర్ పే గ్యాప్(జీపీజీ) – వల్ల మహిళల సంపాదన పురుషుల కంటే 19 శాతం తక్కువగా ఉంది? *- భారత్*
- విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్ట్ కోసం రూ. 4100 కోట్ల రుణాన్ని ఇవ్వనున్న బ్యాంక్? *- కొరియా ఎగ్జిమ్ బ్యాంక్*
- కేవలం 59 నిమిషాల్లో 1600 ఎమ్ఎస్ఎమ్ఈలకు రూ. 689 కోట్ల రుణాన్ని డెడికేటెడ్ పోర్టల్ ద్వారా మంజూరు చేసిన బ్యాంక్? *- పంజాబ్ నేషనల్ బ్యాంక్*
- స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఎస్ఐపీఆర్ఐ) ప్రకారం 2014–2018 మధ్యలో ప్రపంచంలోనే అత్యధికంగా ఆయుధాలను దిగుమతి చేసుకున్న దేశం? *- సౌదీ అరేబియా*
- ఇథియోపియా విమాన దుర్ఘటన తర్వాత భారత్ ఏ విమానాలను నిషేధించింది? *- బోయింగ్ 737 మాక్స్ 8*
- మార్చి 12న 114వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్న బ్యాంక్ ఏది? *- కార్పొరేషన్ బ్యాంక్*
- 6 లక్షల కోట్లు రూపాయల (రూ. 6 ట్రిలియన్)కు పైగా మార్కెట్ విలువ సాధించిన మూడో భారతీయ బ్యాంక్ ఏది? *- హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్*
- ప్రపంచ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజీసీ) తాజా నివేదిక ప్రకారం బంగారం నిల్వల్లో భారత్ ర్యాంక్? *- 11*
- భారత్‌లో పిల్లల చదువు, అవగాహనా నైపుణ్యాల కోసం గూగుల్ ప్రారంభించిన యాప్? *- బోలో*
- ఫ్రెంచ్ స్పేస్ ఏజెన్సీ సీఎన్ఈఎస్, ఇస్రో ఏ వ్యవస్థ అభివృద్ధి కోసం బెంగళూరులో ఒప్పందం కుదుర్చుకున్నాయి? *- స్పేస్ బేస్డ్ మ్యారిటైమ్ సర్వైలెన్స్ సిస్టమ్*
- వార్తల్లో నిలిచిన బేరీషీట్ స్పేస్‌క్రాఫ్ట్ ఏ దేశానికి చెందింది? *- ఇజ్రాయిల్*
- నకిలీ నోట్లను గుర్తించేందుకు ఏ సంస్థ విద్యార్థులు ఓ యాప్‌ను అభివృద్ధి చేశారు? *- ఐఐటీ–ఖరగ్‌పూర్*
- మూడు బిలియన్ అమెరికా డాలర్ల విలువైన అణుశక్తి జలంతర్గామి – చక్ర–3ని భారత సైన్యానికి పదేళ్ల పాటు లీజుకివ్వడానికి ఒప్పందం కుదుర్చుకున్న దేశం? *- రష్యా*
- కేంద్ర ప్రభుత్వం నుంచి భౌగోళిక గుర్తింపు (జీఐ) ట్యాగ్ పొందిన మారయూర్ బెల్లం ఏ ప్రాంతానికి చెందింది? *- ఇడుక్కి, కేరళ*
- ఎస్ఓవీ–(సావరిన్) అనే డిజిటల్ కరెన్సీని విడుదల చేయడానికి ప్రణాళిక రచిస్తున్న దేశం? *- మార్షల్ ఐలాండ్స్*
- 8 ఏళ్ల సుదీర్ఘ ప్రక్రియ తర్వాత తమిళనాడులోని ఈరోడ్‌కు చెందిన ఏ వస్తువుకు భౌగోళిక గుర్తింపు (జీఐ) ట్యాగ్ లభించింది? *- పసుపు*
- గైడెడ్ పినాక ఆయుధ వ్యవస్థను డీఆర్‌డీఓ ఎక్కడ నుంచి పరీక్షించింది? *- పోఖ్రాన్, రాజస్థాన్*
- ఇటీవల రామ్సర్ కన్వెన్షన్‌లో 'అంతర్జాతీయ ప్రాధాన్యత కలిగిన తడినేల' హోదా పొందిన ప్రాంతం? *- సుందరబన్స్*
- రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఎన్ఏఎల్ఎస్ఏ) ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా ఎవరిని నామినేట్ చేశారు? *- శరద్ అరవింద్ బాబ్డే*
- బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు? *- అజిత్ కుమార్ మొహంతి*
- ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ) గుడ్‌విల్ అంబాసిడర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? *- పద్మా లక్ష్మి*
- ఫైనాన్స్ సెక్రెటరీ ఆఫ్ ఇండియాగా ఎవరు నియమితులయ్యారు? *- సుభాశ్ చంద్ర గార్గ్*
- పాలస్తీనా ప్రధానిగా ఎవరు నియమితులయ్యారు? *- మొహమ్మద్ స్టయ్యే*
- విశాఖపట్నంలో కొత్త జోన్ ఏర్పాటు కోసం దక్షిణ కోస్తా రైల్వే స్పెషల్ డ్యూటీ ఆఫీసర్‌గా ఎవరు నియమితులయ్యారు? *- ఎస్. ఎస్. శ్రీనివాస్*
- భారతదేశ 61వ గ్రాండ్ మాస్టర్ ఎవరు? *- ఇనియాన్ పన్నీర్‌సెల్వం*
- దేశంలో తొలి అంతర్జాతీయ బీచ్ వాలీబాల్ టోర్నమెంట్‌కు ఆతిథ్యమివ్వనున్న నగరం? *- విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్*
- సుప్రీంకోర్టు తాజా నిర్ణయం ప్రకారం ఐపీఎస్ అధికారులను పోలీస్ డైరెక్టర్ జనరల్‌గా పరిగణించడానికి కనీస పదవీకాలం? *- 6 నెలలు*
- ఈ – సిగరెట్లు లేదా ఎలక్ట్రానిక్ నికోటిన్ డెలివరీ సిస్టమ్స్ (ఈఎన్‌డీఎస్) వినియోగాన్ని నిషేధించిన 12 రాష్ట్రాల్లోని ఓ రాష్ట్రం? *- ఉత్తరప్రదేశ్*
- తమ క్యాంపస్‌లో స్పేస్ టెక్నాలజీ సెల్ (ఎస్‌టీసీ) ఏర్పాటుకు ఇస్రోతో ఒప్పందం కుదుర్చుకున్న ఐఐటీ ఏది? *- ఐఐటీ– రూర్కీ*
- ఖరగ్‌పూర్‌లో భారతదేశపు తొలి 1.3 పేటాఫ్లాప్ హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ సౌకర్యాన్ని రూపొందించడానికి ఐఐటీ–ఖరగ్‌పూర్, ఏ మిషన్ కింద సీ–డాక్‌తో ఒప్పందం కుదుర్చుకుంది? *- నేషనల్ సూపర్ కంప్యూటింగ్ మిషన్*
- 'వార్ డెకొరేటెడ్ ఇండియా' రెండు రోజుల జాతీయ సమావేశం ఎక్కడ జరిగింది? *- చాందీమందిర్, ఛండీగఢ్*
- అవినీతి అంతం కోసం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ప్రచారం పేరు? *- మై భీ చౌకీదార్*
- లేహ్‌లో నీటికొరతను తగ్గించే లక్ష్యంతో ఏ పర్యావరణ అంశంపై ఇండియా పోస్ట్ (భారత తపాలా శాఖ) ప్రత్యేక స్టాంప్ విడుదల చేసింది? *- మంచు స్తూపాలు*
- భూకంపం తర్వాత మౌలిక వసతుల పునర్నిర్మాణానికి, భారత్ 250 మిలియన్ల అమెరికా డాలర్ల ఆర్థిక సాయాన్ని ఏ దేశానికి అందించనుంది? *- నేపాల్*
- క్రిమియా పునరేకీకరణకు గుర్తుగా క్రిమియా లేదా కెర్చ్ స్ట్రెయిట్ బ్రిడ్జ్ కలిగిన కొత్త నాణేన్ని ఏ దేశ సెంట్రల్ బ్యాంక్ విడుదల చేసింది? *- రష్యా*
- హైదరాబాద్‌లో భారత్ జాతీయ భద్రతా దళాల(ఎన్ఎస్‌జీ)తో కలిసి ఏ దేశానికి చెందిన మిలటరీ దళాలు జాయింట్ ఎక్సర్‌సైజ్‌లను నిర్వహించాయి? *- యుఎస్ఏ*
- కర్తార్‌పూర్ కారిడార్ అమలు కోసం భారత్, పాకిస్తాన్ సంయుక్తంగా పనిచేయడానికి ఉద్దేశించిన తొలి సమావేశం ఎక్కడ జరిగింది? *- అట్టారి, పంజాబ్*
- బ్రిక్స్ తొలి షెర్పా సమావేశం – 2019 ఎక్కడ జరిగింది? *- కురిటిబా, బ్రెజిల్*
- 'డిజిటల్ ఎడ్యుకేషన్ ఇనిషియేటివ్స్'లో సహకారం కోసం భారత్‌తో ఒప్పందం కుదుర్చుకున్న దేశం? *- అఫ్ఘనిస్తాన్*
- భారత సైన్యం, 16 ఆఫ్రికన్ దేశాల మధ్య జరిగే 'ఆఫ్రికా–ఇండియా జాయింట్ ఫీల్డ్ ట్రైనింగ్ ఎక్సర్‌సైజ్–19'ను ఏ భారతీయ నగరంలో నిర్వహించనున్నారు? *- పూణే*
- సముద్ర తీర పరిరక్షణ, భద్రత కోసం ఇండోనేషియా సబాంగ్‌ను సందర్శించే మొదటి భారతీయ కోస్ట్‌గార్డ్ షిప్ ఏది? *- ఐఎన్ఎస్ విజిత్*
- విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్, పునర్వవస్థీకరించిన ఇందిరా గాంధీ మెమోరియల్ ఆసుపత్రిని ఎక్కడ ప్రారంభించారు? *- మాలే, మాల్దీవులు*
- ఏ దేశ రాజధాని పేరును నుర్–సుల్తాన్‌గా మార్చారు? *- కజకిస్తాన్*
- ఏ పథకం కింద బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీవోఐ) ఉద్యోగులకు షేర్లను జారీ చేయడం ద్వారా 660.80 కోట్ల రూపాయలను సేకరించింది? *- ఎంప్లాయిస్ షేర్ పర్చేజ్ స్కీమ్*
- వయోజనులు, అంధులు, దివ్యాంగులు, బలహీన ఖాతాదారుల కోసం, 'డోర్ స్టెప్ బ్యాంకింగ్' పేరుతో కొత్త సేవలను ప్రారంభించిన బ్యాంక్? *- భారతీయ స్టేట్ బ్యాంక్*
- 'ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఆఫ్ ఇండియా లిమిటెడ్' ఏ బ్యాంక్ మీడియం టర్మ్ పెరుగుదల రేటును 25–30 శాతంగా అంచనా వేసింది? *- స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్*
- భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఏ బ్యాంక్‌ను ప్రైవేట్ సెక్టర్ లెండర్‌గా వర్గీకరించింది? *- ఐడీబీఐ బ్యాంక్*
- ఐసీఆర్ఏ ప్రకారం 2020 మార్చిలో బ్యాంక్‌ల స్థూల ఎన్‌పీఏ (నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్) నిధుల శాతం? *- 7.9 శాతం*
- ఇరాన్, చబహార్ పోర్ట్ ద్వారా ఐక్యరాజ్యసమితి 'ట్రాన్స్‌పోర్ట్ ఇంటర్నేషనక్స్ రూటియర్స్' కింద దిగుమతి చేసుకున్న తొలి దేశం? *- అఫ్ఘనిస్తాన్*
- డెబిట్ కార్డు అవసరం లేకుండానే ఏటీఎంల నుంచి నగదును తీసుకునేందుకు భారతీయ స్టేట్ బ్యాంక్ ప్రవేశపెట్టిన కొత్త సేవ పేరు? *- యోనో క్యాష్*
- స్వచ్ఛ భారత్ మిషన్‌ను వేగవంతం చేయడానికి మైక్రోసాఫ్ట్ ప్రారంభించిన పథకం పేరు? *- సంగం*
- తప్పుడు సమాచార (నకిలీ వార్తలు) సవాళ్లను ఎదుర్కోడానికి నాస్కామ్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తున్న సంస్థ? *- వాట్సాప్*
- రాజధాని నగరంలో రవాణా మౌలిక వసతలను బలోపేతం చేయడానికి ఓలాతో ఒప్పందం కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం? *- తెలంగాణ*
- ఏ రాష్ట్రంలో సాగుచేసే 'సిర్సీ సుపారీ'కి అరెకా నట్ విభాగంలో ఇటీవల భౌగోళిక గుర్తింపు (జీఐ) ట్యాగ్ లభించింది? *- కర్ణాటక*
- రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో డీఆర్‌డీఓ రెండోసారి పరీక్షించిన క్షిపణి? *- మేన్ పోర్టబుల్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిసైల్ (ఎమ్‌పీఏటీజీఎమ్)*
- పలుచటి వాయువు నుంచి నీటిని తయారు చేసే సౌరశక్తి పరికరాన్ని ఏ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు? *- టెక్సాస్ విశ్వవిద్యాలయం*
- ఎన్నికల పరిశీలకుల కోసం జాతీయ ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టిన యాప్? *- అబ్జర్వర్ యాప్*
- వాతావారణ మార్పుల వల్ల ఏ రాష్ట్రానికి అత్యధికంగా హాని జరుగుతుందని వివిధ ఐఐటీలు, ఐఐఎస్‌సీ బెంగళూరు అధ్యయనాలు గుర్తించాయి? *- అసోం*
- మొజాంబిక్ నగరమైన బీరాను వణికించిన తుఫాను పేరు? *- ఇడాయ్ తుఫాను*
- రక్షిత ప్రాంతాలలో 'ఒట్టెర్స్' జనాభా గణనను మొదటిసారి నిర్వహించిన రాష్ట్రం ఏది? *- ఉత్తరప్రదేశ్*
- జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? *- ఎం.ఆర్. కుమార్*
- క్రికెట్ పరిపాలనకు సంబంధించి వివిధ వివాదాల పరిష్కారానికి సుప్రీంకోర్టు మధ్యవర్తిగా ఎవరిని నియమించింది? *- పి.ఎస్. నరసింహా*
- మనోహర్ పారికర్ మరణం తర్వాత గోవా 13వ ముఖ్యమంత్రిగా ఎవరు ప్రమాణ స్వీకారం చేశారు? *- ప్రమోద్ సావంత్*
- రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తొలి (అవినీతి వ్యతిరేక అంబుడ్స్‌మెన్) లోక్‌పాల్‌గా ఎవరిని నియమించారు? *- పినాకి చంద్ర ఘోష్*
- జాతీయ ఎన్నికల సంఘం తొలి ట్రాన్స్‌జెండర్ ఎన్నికల రాయబారిగా నియమించిన ముంబై సామాజిక వేత్త పేరు? *- గౌరీ సావంత్*
- ఒకరోజు అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగంగా 8వేల పరుగులు సాధించిన ముగ్గురిలో ఒకరుగా నిలిచిన భారత్ క్రికెటర్? *- రోహిత్ శర్మ*
- స్పెషల్ ఒలంపిక్స్ వరల్డ్ సమ్మర్ గేమ్స్–2019కి ఆతిథ్యమివ్వనున్న ఆసియా దేశం? *- అబుదాబీ, యూఏఈ*
- తొలిసారిగా 2020లో ఫిఫా – అండర్ 17 మహిళల ప్రపంచ కప్‌ను నిర్వహించనున్న దేశం? *- భారత్*
- టెస్ట్ క్రికెట్ ఆడటానికి ఇటీవల ఐసీసీ 12వ పూర్తి సభ్య దేశంగా ఆవిర్భవించిన దేశం? *- ఆఫ్ఘనిస్తాన్*
- ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం–2019 నేపథ్యం? *- విశ్వసనీయ స్మార్ట్ ఉత్పత్తులు*
- ఉత్తమ్ యుద్ధ్ సేవా మెడల్‌తో ఎవరిని సత్కరించారు? *- శరణ్‌జీత్ సింగ్*
- జెనీవాకు చెందిన సంస్థతో ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన భారత తొలి అటవీ సర్టిఫికేషన్ పథకం పేరు? *- సర్టిఫికేషన్ స్టాండర్డ్ ఫర్ సస్టైన్‌బుల్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్*
- ఏ చట్టం ఆధారంగా కేంద్ర ప్రభుత్వం జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ (జేకేఎల్ఎఫ్)ను నిషేధించింది? *-అన్‌లాఫుల్ యాక్టివిటీస్ ప్రివెన్షన్ యాక్ట్(యూఏపీఏ), 1967*
- 64వ ఫిల్మ్‌ఫేర్ అవార్డు 2019 జీవిత సాఫల్య పురస్కారం ఎవరికి లభించింది? *- శ్రీదేవి*
- న్యూఢిల్లీలో జరిగిన 'ఫిన్‌టెక్ కాన్‌క్లేవ్'ను నిర్వహించింది? *- నీతీ ఆయోగ్*
- వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) విడుదల చేసిన ఎనర్జీ ట్రాన్సిషన్ ఇండెక్స్ 2019 లో భారతదేశపు ర్యాంక్ ఎంత? *- 76*
- రాష్ట్రంలోని దివ్యాంగుల కోసం మహారాష్ట్ర ఎన్నికల సంఘం ప్రారంభించిన యాప్? *- పీడబ్ల్యూడీ*
- చీఫ్ ఆఫ్ ది నేవల్ స్టాఫ్ సునీల్ లాంబా, భారత నౌకాదళానికి చెందిన న్యూక్లియర్ బయోలాజికల్, కెమికల్ ట్రైనింగ్ ఫెసిలిటీ–అభేద్యను ఎక్కడ అప్పగించారు? *- ఐఎన్ఎస్ శివాజీ, లోనావ్లా*
- తొలి భారత సైనిక పర్వతారోహణ సాహస యాత్ర ఏ పర్వతంపై జరిగింది? *- మౌంట్ మకాలు*
- శ్రీలంకలోని దయాతలవాలో భారత్–శ్రీలంక సైన్యం మధ్య జరిగిన జాయింట్ ట్రైనింగ్ మిలిటరీ వ్యాయామం పేరు? *- మిత్రశక్తి VI*
- హిందూ యాత్రికుల కోసం పాకిస్తాన్ ప్రభుత్వం ఆమోదించిన కారిడార్ పేరు? *- శారదాపీఠ్ కారిడార్*

మిగతా రేపటి 'విద్య'లో... →